
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
17 వ వసంతంలోకి



మెదక్



సంగారెడ్డి



సిద్దిపేట

శనివారం 16 మార్చ్ 2024

# గూడెం మహిపాల్ రెడ్డి...
# సోదరుడి అరెస్టు..!

- అనుమతులు లేకుండా క్వారీ నిర్వహించినట్లు నిర్ధారణ.
- కోట్ల విలువ చేసే ప్రభుత్వ భూముల్లో మైనింగ్ చేసినట్లు ఆరోపణలు..!
- స్థానిక తహసిల్దార్ ఫిర్యాదు మేరకు ఎఫ్.ఐ.ఆర్ నమోదు.
- పటాన్ చెరు లో భారీగా మోహరించిన పోలీసులు..!
- తెల్లవారుజామున మూడు గంటలకి అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం..!





వివరాలు 2లో

# అక్రమ అరెస్టులతో...
# లొంగదీసుకోలేరు..!

మాజీ మంత్రి,సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు



వివరాలు 2లో

## అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల
## నిర్వహణపై అవగాహన

బొల్లారం పురపాలక సంఘం చైర్మన్ కోలన్ రోజా బాల్ రెడ్డి
జూన్10 లోపు ప్రభుత్వ పాఠశాలలలో కనీస సదుపాయాల కల్పన పూర్తి

: జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి




జిన్నారం మేజర్ న్యూస్:అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల చే ప్రభుత్వ పాఠశాలలో కనీస మౌలిక వసతులు కల్పించాలని ప్రభుత్వం నిర్ణయించిందని రాష్ట్ర ప్రభుత్వం ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి తెలిపారని బొల్లారం పురపాలక సంఘం చైర్మన్ రోజా బాల్ రెడ్డి తెలిపారు.శుక్రవారం సంగారెడ్డి కలెక్టర్ వల్లూరి క్రాంతి ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రభుత్వ బడులలో అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల నిర్వహణపై అవగాహన కార్యక్రమంలో బొల్లారం పురపాలక సంఘం చైర్మన్ పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ చంద్రశేఖర్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా మంత్రిని...
# విమర్శించడం విడ్డూరం..!

- ఎమ్మెల్యే ఆయన సోదరుడు అరాచకం
- ప్రభుత్వానికి 30కోట్ల రాయల్టి ఎగవేత
- 300 కోట్ల ప్రభుత్వానికి కట్టాల్సిన డబ్బు ఎగ్గొట్టారు
- మాజీ మంత్రి హరీష్ రావు బాగోతం తెలియంది ఎవరికి
- పటాన్ చెరును ఏటీఎంగా వాడుకున్నారు.
- గతంలో టీఆర్ఎస్ లోకి రాకుంటే పదవిచ్చుతున్ని చేసింది మర్చిపోయారా...
- పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కాట శ్రీనివాస్ గౌడ్



పటాన్ చెరు మేజర్ న్యూస్ ; స్థానిక ఎమ్మెల్యే సోదరుడు గూడెం మధుసూదన్ రెడ్డి అరెస్టు విషయంలో రాష్ట్ర మంత్రి దామోదర్ రాజనర్సింహ ప్రమేయం ఉందని మాజీ మంత్రి హరీష్ రావు, పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డిలు విమర్శించడం విడ్డూరంగా ఉందని పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కాట శ్రీనివాస్ గౌడ్ అన్నారు. శుక్రవారం పటాన్ చెరు పట్టణంలో కాట శ్రీనివాస్ గౌడ్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.మాజీ మంత్రి హరీష్ రావు, ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. మండలంలోని లక్దారం క్వారీ విషయంలో గూడెం మహిపాల్ రెడ్డి ప్రభుత్వానికి 30కోట్ల రాయల్టిని ఎగవేశారని అన్నారు. పరిమితికి మించి 10లక్షల క్యూబిక్ మీటర్ల మేరకు అక్రమంగా మైనింగ్ చేశారని . 300 కోట్ల రూపాయలు ప్రభుత్వానికి కట్టాల్సిన డబ్బు ఎగ్గొట్టారని విమర్శించారు. నాటి ప్రభుత్వాన్ని కూడా తప్పుదోవ పట్టించారని చెప్పారు.

వివరాలు 2లో

# గూడెం మహిపాల్ రెడ్డి... సోదరుడి అరెస్టు..!



మొదటిపేజీ తరువాయి...

సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి ; అక్రమ మైనింగ్ కు పాల్పడుతూ ప్రభుత్వ ఆదాయానికి భారీ ఎత్తున గండి కొట్టారు అన్న ఆరోపణలపై పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి సోదరుడు గూడెం మధుసూదన్ రెడ్డి ని శుక్రవారం తెల్లవారుజామున మూడు గంటలకు పటాన్ చెరు పోలీసులు అదుపులోకి తీసుకొని రిమాండ్ కు తరలించారు. వివరాల్లోకి వెళితే సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు మండలం లక్డారం గ్రామ పరిధిలో గూడెం బ్రదర్స్ ఏర్పాటు చేసుకున్న సంతోష్ సాండ్ అండ్ గ్రానైట్స్ సప్లయర్స్ సంస్థ గత కొన్ని సంవత్సరాలుగా మైనింగ్ నిర్వహిస్తున్నారు. అయితే మైనింగ్ అనుమతులు ముగిసినా గూడెం మధుసూదన్ రెడ్డి అనుమతులను పునరుద్ధరించకుండా సుమారు సంవత్సరం పాటు అనుమతులు లేకుండా మైనింగ్ నిర్వహించినట్లు టాస్కోర్స్ కమిటీ అంతేకాకుండా ఆ సంస్థకు ప్రభుత్వం మైనింగ్ నిమిత్తం నిర్దేశించిన విస్తీర్ణంకు అదనంగా సుమారు 13 ఎకరాల ప్రభుత్వ భూమిలో అక్రమ మైనింగ్ కు పాల్పడ్డట్లు టాస్క్ ఫోర్స్ కమిటీ నిర్ధారించడంతో ఆయనను అదుపులోకి తీసుకొని రిమాండ్ కు తరలించారు.అయితే మైనింగ్ శాఖ నిబంధనల ప్రకారం అనుమతులు ముగిసిన తర్వాత అనుమతులను పునరుద్ధరించకుండా మైనింగ్ నిర్వహిస్తే భారీ స్థాయిలో జరిమానాలు విధించడమే కాకుండా పలు సెక్షన్ల కింద కేసులు నమోదు చేసే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. అయితే గూడెం మధుసూదన్ రెడ్డిని అదుపులోకి తీసుకున్న పోలీసులు అతనిపై పలు సెక్షన్లతోపాటు,ఆర్థిక నేరం కింద సెక్షన్ల తో పాటు నాన్ బేలబుల్ సెక్షన్లతో గూడెం మధుసూదన్ రెడ్డిని రిమాండ్ కు తరలించినట్లు సమాచారం.ఈ సందర్భంగా పటాన్ చెరు లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు భారీ ఎత్తున మోహరించి ముందు జాగ్రత్త చర్యలు తీసుకున్నారు.

# అక్రమ అరెస్టులతో... లొంగదీసుకోలేరు..!

మొదటిపేజీ తరువాయి...

సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి ; అక్రమ అరెస్టులతో తమ పార్టీ నాయకులను, కార్యకర్తలను లొంగదీసుకోలేరు అని మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు అన్నారు. పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి సోదరుడు గూడెం మధుసూదన్ రెడ్డిని అరెస్టు చేసిన సందర్భంగా శుక్రవారం పటాన్ చెరు లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డితో కలిసి ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిపక్షాన్ని అణిచివేయాలన్నా ధోరణిలో ప్రభుత్వం వెళుతుందని ఇది మంచి పద్ధతి కాదని అన్నారు.గూడెం మధుసూదన్ రెడ్డి పై అభియోగం మోపిన నేరాలపై ఎలాంటి ఆధారాలు లేవని సంతోష్ స్టాండ్ అండ్ గ్రానైట్స్ సప్లయర్ సంస్థకు అన్ని అనుమతులు ఉన్నాయని అయినా అధికార మదంతో అణిచివేత ధోరణికి పాల్పడుతున్నారని మండిపడ్డారు. లక్డారం గ్రామ పరిధిలో ఉన్న కాంగ్రెస్ పార్టీ కి చెందిన నాయకుల మైనింగ్ సంస్థలపై ఎలాంటి చర్యలు తీసుకోకుండా రాజకీయ కక్ష సాధింపులో భాగంగా జిల్లా మంత్రి ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నాడని ఆరోపించారు.భయపెట్టి తమ పార్టీలో చేర్చుకోవాలనే ఆలోచనను కాంగ్రెస్ పార్టీ నాయకులు వదిలేయాలని హితవు పలికారు. సక్రమంగా వ్యాపారం నిర్వహించుకుంటున్న తమ పార్టీ నాయకులను వేధింపులకు గురి చేయడం మంచి పద్ధతి కాదని అన్నారు.ఒకవేళ టాస్క్ ఫోర్స్ కమిటీ విచారణలో అక్రమాలు జరిగినట్లు నిర్ధారణ అయితే సంబంధిత సంస్థ యాజమాన్యానికి ముందుగా నోటీసులు ఇవ్వాల్సి ఉంటుందని అన్నారు.అందుకు విరుద్ధంగా తెల్లవారుజామున ఇంటి మీద దాడి చేసి అరెస్టు చేయడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు.ఇలాంటి వేధింపులకు, బెదిరింపులకు భయపడేది లేదని అన్నారు.ఈ సమావేశంలో పలువురు బీ.ఆర్.ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## సిసి రోడ్డు పనులను ప్రారంభించిన నర్సాపూర్ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి, జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్





కొల్చారం సూర్య మెజర్ న్యూస్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆధ్వర్యంలో సిసి రోడ్డు ప్రారంభించారు, ఈ కార్యక్రమానికి పిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంజనేయులు గౌడ్ కిసాన్ సేల్ రాష్ట్ర అధ్యక్షులు ముఖ్యఅతిథిగా హాజరై కొల్చారం మండలం అప్పాజీపల్లి కృష్ణాపూర్ ఘనపూర్ వరిగుంతం రంగంపేట గ్రామాల్లో ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో ప్రారంభించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుండి ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండి పారదర్శకతమైన పాలనకు పునాదులు వేసామని ఎన్నికలు చేసిన వాగ్దానాలలో ఆరోగ్యలు అమలు చేసి తీరుతామని ఈ ఆరు గరంటీలు ఇప్పటికే కొన్ని అమలై ప్రజాదరణ పొందుతున్నాయని మిగతావి కూడా రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో అధికారులు అమలు అవుతాయని అన్నారు, నాగుల గారి మల్లేశం గౌడ్, ఉపాధ్యక్షుడు గోవర్ధన్, మాజీ సీనియర్ నేత దేవన గారి శేఖర్, గంగసాని మహేశ్వర్ రెడ్డి, అక్రమ్, శేఖర్, బాల్రాజ్, బండి మల్లేశం, కొండకృష్ణ, కొల్చారం పిఎసిఎస్ చైర్మన్ నాగూర్ మనోహర్, వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు,

## సిసి రోడ్డు పనులను ప్రారంభించిన నర్సాపూర్ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి

### జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్



కొల్చారం సూర్య మెజర్ న్యూస్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆధ్వర్యంలో సిసి రోడ్డు ప్రారంభించారు, ఈ కార్యక్రమానికి పిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ కిసాన్ సేల్ రాష్ట్ర అధ్యక్షులు ముఖ్యఅతిథిగా హాజరై కొల్చారం మండలం అప్పాజీపల్లి కృష్ణాపూర్ ఘనపూర్ వరిగుంతం రంగంపేట గ్రామాల్లో ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో ప్రారంభించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుండి ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండి పారదర్శకతమైన పాలనకు పునాదులు వేసామని ఎన్నికలు చేసిన వాగ్దానాలలో ఆరోగ్యలు అమలు చేసి తీరుతామని ఈ ఆరు గరంటీలు ఇప్పటికే కొన్ని అమలై ప్రజాదరణ పొందుతున్నాయని మిగతావి కూడా రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో అధికారులు అమలు అవుతాయని అన్నారు, నాగుల గారి మల్లేశం గౌడ్, ఉపాధ్యక్షుడు గోవర్ధన్, మాజీ సీనియర్ నేత దేవన గారి శేఖర్, గంగసాని మహేశ్వర్ రెడ్డి, అక్రమ్, శేఖర్, బాల్రాజ్, బండి మల్లేశం, కొండకృష్ణ, కొల్చారం పిఎసిఎస్ చైర్మన్ నాగూర్ మనోహర్, వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# జిల్లా మంత్రిని... విమర్శించడం విడ్డూరం..!

మొదటిపేజీ తరువాయి...

ఎమ్మెల్యే, ఆయన సోదరుడు ఒకప్పుడు అరాచకాలు అంతా ఇంతా కాదా. మాజీ మంత్రి హరీష్ రావు కూడా గతంలో దొంగలకు సద్ది కట్టారని విమర్శించారు. చెరువులు, కుంటలు కబ్జా చేసి వందల కోట్ల రూపాయలు కొల్లగొట్టారని విమర్శించారు. గ్రీన్ ట్రిబ్యునల్ తీర్పు ఇచ్చినా 10.3.2023 నాడే క్లోజింగ్ ఆర్డర్ వచ్చినా అధికారులు దాచి పెట్టారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం పారదర్శకంగా వ్యవహరిస్తుందని అన్నారు. వేల కోట్ల రూపాయలు అవినీతి చేసి దోచుకున్న డబ్బు దాచుకున్నారని మండిపడ్డారు. పుట్టుకతో భూస్వామిని అంటున్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి 2014 లో తన అఫిడవిట్ లో ఆస్తుల చిట్టా తీస్తే తెలుస్తుందన్నారు. పటాన్ చెరును ఏటిఎంగా మార్చుకుని అక్రమార్కులకు పాల్పడుతున్నారని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ పార్టీలోకి ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అవసరం లేదన్నారు. అక్రమ దందాలు కాపాడుకునేందుకు ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. ఇదే మాజీ మంత్రి హరీష్ రావు నన్ను గతంలో టీఆర్ఎస్ లోకి రావాలని ఒత్తిడికి గురిచేసి, ఒప్పుకోకపోతే తనను సర్పంచ్ పదవి నుంచి తొలగించారని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ నిస్వార్థంగా ప్రభుత్వం నడిపిస్తుందని, అవినీతిని ప్రోత్సహించేది లేదన్నారు. హరీష్ రావు బాగోతాలు అందరికీ తెలుసని, ఏ భూమి కబ్జా అయినా, ఎక్కడ అవినీతి జరిగినా వారి హస్తం ఉంటుందని ఆరోపించారు. పటాన్ చెరు నియోజకవర్గంలో జరిగిన భారీ కుంభకోణాలలో హరీష్ రావు వాట ఎంతో చెప్పాలని డిమాండ్ చేశారు. మంత్రి దామోదర రాజనర్సింహపై హరీష్ రావు అసంబద్ధ ప్రేలాపనలు తగదు అన్నారు. 40వేల దొంగ ఓట్లతో గెలిచిన మహిపాల్ రెడ్డిది ఓ గెలుపా అన్నారు. నిజంగా నిజాయితీ ఉంటే తక్షణమే రాజీనామా చేయాలని సూచించారు. ఇపుడే మహిపాల్ రెడ్డి రాజీనామా చేస్తే ఇద్దరం ఎన్నికలకు పోదామని, 30వేల మెజారిటీతో కాంగ్రెస్ పార్టీ గెలుస్తుందని సవాల్ విసిరారు. ఈ కార్యక్రమంలో పటాన్ చెరు మండల కాంగ్రెస్ అధ్యక్షులు సుధాకర్ గౌడ్, జిన్నారం ఎంపీపీ రవీందర్ గౌడ్, పట్టణ అధ్యక్షుడు నర్సింహారెడ్డి, అమీన్ పూర్ మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు శశిధర్ రెడ్డి, కౌన్సిలర్ మున్నా, సీనియర్ కాంగ్రెస్ నాయకులు గడ్డం శ్రీశైలం, శివానంద్, వెంకన్న, రాజిరెడ్డి, జయమ్మ, చిన్న ముదిరాజ్, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



# గిరిజన గురుకులంలో వేసవి ప్రత్యేక శిక్షణ ఆరంభం

- హాజరైన 11 కళాశాల ఇంటర్ మొదటి సంవత్సర విద్యార్థినులు
- ఈ నెల 29 కొనసాగనున్న క్యాంప్
- విద్యార్థులు సమగ్ర అభివృద్ధికి దోహదం

## -ఆర్సీవో సంపత్ కుమార్



మెదక్ మెజార్ న్యూస్ ప్రతినిధి ; ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం విద్యార్థులకు వార్షిక పరీక్షలు పూర్తికావడంతో వేసవి సెలవులను సద్వినియోగం చేసుకునేందుకు తెలంగాణ గిరిజన గురుకులం ప్రణాళిక సిద్ధం చేసింది.ఇంటర్ ప్రథమ సంవత్సర విద్యార్థినులకు 'సమ్మర్ స్ప్రీ ' పేరిట ప్రత్యేక శిక్షణ కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. అందులో భాగంగా మెదక్ లోని అజంపుర గిరిజన గురుకుల బాలికల కళాశాలలో శుక్రవారం నుంచి ఈనెల 29 వరకు కొనసాగనున్న కార్యక్రమాన్ని ఆర్సీసీ సంపత్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థినులకు వివిధ అంశాలపై నిపుణులు తర్ఫీదునిస్తారన్నారు.ఈ 15 రోజుల్లో విద్యార్థినులకు కమ్యూనికేషన్, లైఫ్, పబ్లిక్ స్పీకింగ్, మీడియా స్కిల్స్ వంటి అంశాలపై శిక్షణ పొందనున్నారు. ఇందుకోసం ఎంపిక చేసిన 11 కళాశాల విద్యార్థినులు హాజరయ్యారని, వారికి అన్ని అంశాల్లో శిక్షణ ఇచ్చేందుకు వివిధ యూనివర్సిటీల నుంచి వచ్చిన శిక్షకులు ప్రణాళిక ప్రకారం బోధించనున్నారు.ప్రతిరోజు ప్రత్యేకమైన కార్యక్రమాలతో పాటు స్పెషల్ మెనూ అందిస్తామన్నారు. ప్రత్యేక కార్యక్రమం విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి దోహదపడుతుందన్నారు. ఈ అవకాశాన్ని ప్రతీ విద్యార్థిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో క్యాంప్ కోఆర్డినేటర్ ప్రిన్సిపాల్ హిమబిందు, శిక్షకులు అపర్ణ, దీప్తి, లక్ష్మి, అర్షియా, అధ్యాపకులు పాల్గొన్నారు.

# ఎన్నికల సంఘం నియమాలు తప్పక పాటించాలి

## - జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి ; స్థానిక కలెక్టర్ కార్యాలయం లోని కలెక్టర్ ఛాంబర్ లో శుక్రవారం అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు ,సిద్దిపేట అదనపు కలెక్టర్ గరిమ అగర్వాల్ లతో కలిసి ఏ ఆర్ ఓ లు,నోడల్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ పార్ల మెంట్ ఎన్నికలు షెడ్యూల్ రనుండడం తో నోడల్ అధికారులు కచ్చితంగా ఎన్నికల సంఘం నియమాలు తప్పక పాటించాలన్నారు.ఎన్నికల నియమాలు అమలులోకి వచ్చిన 24 గంటలు,48 గంటలు,72 గంటల్లో అధికారులు చేయవలసిన విధులను వివరించారు.పోలింగ్ కేంద్రాల గుర్తింపు,ప్రభుత్వ కార్యాలయాల్లో రాజకీయ పార్టీల నాయకుల పోటో లు,రాజకీయ పార్టీలు గుర్తింపు చిహ్నాలు,ఉండకుండా చూడాలన్నారు. ప్రభుత్వ స్థలాల్లో ఎలాంటి రాజకీయ పార్టీల,నాయకుల ఫ్లెక్సీలు, బోర్డ్ లు,బ్యానర్లు, గోడ రాతలు,రాజకీయ పార్టీల జెండాలు,లేకుండా జాగ్రత్తగా పరిశీలించాలన్నారు. పోస్టల్ బ్యాలెట్ వివరాలు, హోం ఓటింగ్ , సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల గుర్తింపు,పోలింగ్ రోజు,కౌంటింగ్ రోజు తీసుకోవాల్సిన జాగ్రత్తల పై దిశ నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ పద్మశ్రీ, ఏఆర్వోలు, ఆర్డీవోలు ,తహసిల్దార్లు ,ఎలక్షన్ సూపర్డెంట్ హర్దీప్ సింగ్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల ఏర్పాటు

- మహిళా సంఘాల ఆధ్వర్యంలో పాఠశాల నిర్వహణ
- మహిళా సాధికారత - మహిళల ఆర్ధిక బలోపేత మే ప్రభుత్వలక్ష్యం





సంగారెడ్డి మెజార్ న్యూస్ ప్రతినిధి ; జిల్లాలోని ప్రతి ప్రభుత్వ పాఠశాలలో అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీలు ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో మునిసిపల్ కమిషనర్లు , మండల విద్యాధికారులు, ఎంపీడీవోలు, ఎంఈఓ లు , మండల సమైక్యలు , పట్టణ సమైక్యలతో ఏర్పాటుచేసిన అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాల నిర్వహణ బాధ్యతలను స్వశక్తి మహిళా సంఘాలకు అప్పగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని టెలికాన్ఫిరెన్స్ లో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి తెలియజేయడం జరిగిందని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల విద్యా ప్రమాణాలు పెంచి నాణ్యమైన గుణాత్మక విద్యను అందించాలని దృఢ సంకల్పంతో ముందుకు పోతుందని ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా పనిచేయాల్సిన అవసరం ఉందని అన్నారు. మహిళా సాధికారత, మహిళల బలోపేతమే ప్రభుత్వ ముఖ్య ఉద్దేశం అని తెలిపారు. అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీలలో ముఖ్యపాత్ర స్వయం సహాయక బృందాలు దేనని ఆమె అన్నారు . తల్లులే కమిటీ సభ్యులుగా ఉంటారని , ప్రతి పాఠశాలలో మౌలిక వసతులు కల్పన, ప్రతి పాఠశాలని మానిటరింగ్ చేయడం , వచ్చే విద్య సంవత్సరం పాఠశాలలో పున ప్రారంభం నాటికి ఏకరూప దుస్తులు అందించడంమే అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ముఖ్యమైన అంశాలని పేర్కొన్నారు . పాఠశాలల్లో డ్రింకింగ్ వాటర్, మరుగుదొడ్ల మరమ్మత్తులు ,బాలికల పాఠశాలల్లో నూతన మరుగుదొడ్ల నిర్మాణం, మైనర్ ఎలక్ట్రిఫికేషన్ ఫ్యాన్లు ట్యూబ్ లైట్స్ స్విచ్ బోర్డ్స్ ఏర్పాటు చేయుట, టైల్స్, ఫ్లోరింగ్, రూఫ్ లీకేజెస్ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా కిచెన్ షేడ్స్ టాయిలెట్స్ నిర్మాణం జిల్లా సమైక్య ఆధ్వర్యంలో అడ్మినిస్ట్రేషన్ శాంక్షన్ ఇస్తామని, ఈ పనులన్నిటికీ ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ టెక్నికల్ సిబ్బంది మహిళా సమైక్య సభ్యులకు గైడెన్స్ ఇస్తారని అమ్మ ఆదర్శ పాఠశాలల కిచెన్ సెట్స్ టాయిలెట్స్ జూన్ వరకు పూర్తి చేయాలని వర్క్ ప్రారంభించినప్పుడు వర్క్ ముగిసిన తర్వాత ఫోటోలు తీసుకుని ఎంబి రికార్డ్ చేసి ఏ ఈ ,డి ఈ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సమన్వయంతో జిల్లా సమైక్య ఆధ్వర్యంలో కలెక్టర్కు అందించాలని చెప్పారు.అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల వద్ద 25 వేల రూపాయల వరకు ఎమర్జెన్సీ నిధులు వినియోగించవచ్చని, మిగిలిన పనులు జిల్లా సమాఖ్య కు కేటాయించాల్సి ఉంటుందని, డి ఎం ఎఫ్ టి, ప్రత్యేక అభివృద్ధి నిధులు, నరేగా నిధులను వినియోగించుకొని పాఠశాలలో మౌలిక వసతులు చేపట్టాలని అన్నారు.అమ్మ పాఠశాల నిర్వహణ కమిటీకి ప్రత్యేక బ్యాంక్ ఖాతా ప్రారంభించాలని అన్నారు. పాఠశాలలో చేపట్టిన పనులకు లక్ష రూపాయల వరకు ఎంపీడీవో పరిశీలించి బిల్లులు చెల్లిస్తారని, లక్షకు పైగా పనులకు ఎం బుక్ లను పరిశీలించే జిల్లా కలెక్టర్ చెలింపులు చేస్తారని, అవసరమైన నిధులు కలెక్టర్ వద్ద అందుబాటులో ఉంచుతామని అన్నారు. మన ఊరు మనబడి ద్వారా ప్రారంభించబడి ఇంకా పూర్తికాని పనులను ప్రాధాన్యత క్రమంలో పూర్తిచేయాలని తెలిపారు ఈ సదస్సులో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ , జెడ్పి సి ఈ ఓ జానకిరెడ్డి ,డి ఆర్ డి ఓ జ్యోతి ,మెప్మా పై డి గీత , మునిసిపల్ చైర్మన్లు , సంబంధిత ఇంజినీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

# యూనిఫామ్ కుట్టడంపై మహిళలకు అవగాహన



పెద్ద శంకరంపేట మేజర్ న్యూస్ : మండలంలోని అయా ప్రభుత్వ పాఠశాలలకు చెందిన విద్యార్థులకు యూనిఫాం కుట్టడంపై మహిళా సమాఖ్య సభ్యులకు శుక్రవారం ఐకెపి ఏపియం గోపాల్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా స్థానిక శక్తి భవన్లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు మహిళలు ఆర్థికంగా ఎదగాలనే ఉద్దేశంతో వారికి పాఠశాలలో యాజమాన్య హక్కులతో, విద్యార్థుల భవిష్యత్తుకు సంభందించి తీసుకోవాల్సిన జాగ్రత్తలు, యూనిఫాం కుట్టడంపై అవగాహన కల్పిస్తున్నామన్నారు. వచ్చే విద్యాసంవత్సరం ప్రారంభం వరకు విద్యార్థులకు యూనిఫాంలు కుట్టి అందించేందుకు చర్యలు చేపట్టామన్నారు. కార్యక్రమంలో మహిళా సమాఖ్య మండల అధ్యక్షురాలు ఫౌజియా, సీసీలు నిరంజన్, యోహాన్, సునీత, సిబ్బంది స్వరూప, సాయిరెడ్డి తదితరులున్నారు.

# మాజీమంత్రి హరీష్ రావు వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించిన ఎమ్మెల్యే



నారాయణఖేడ్ సూర్య మేజర్ న్యూస్ : సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ళ.సంజీవరెడ్డి విలేకరుల సమావేశం నిర్వహించారు పటాన్చెరులో అక్రమంగా కొనసాగిస్తున్న క్రషర్ యజమాని మధుసూదన్ రెడ్డిని శుక్రవారం అరెస్టుపై హరీష్ రావు కాంగ్రెస్ ప్రభుత్వంపై చేసిన వ్యాఖ్యలు తీవ్రంగా ఖండించారు పార్టీలోకి రాకపోవడంతో ఇలా వేధిస్తున్నారని ఆయన పేర్కొనడం అస్పాస్పదమన్నారు అక్రమ మైనింగ్ చేస్తున్న వారిపై అధికారుల చర్యలకు తమకు సంబంధం లేదన్నారు

# నరేంద్ర మోదీ రోడ్ షోలో పాల్గొన్న సంగారెడ్డి అసెంబ్లీ ఇంచార్జ్ పులిమామిడి రాజు



సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : మల్కాజిగిరి నియోజకవర్గంలో ప్రధాని నరేంద్రమోదీ గారి విజయ సంకల్ప రోడ్డుషో కార్యక్రమం మల్కాజిగిరి పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి ఈటెల రాజేందర్ గారి ఆధ్వర్యంలో భారీ రోడ్ షో మిర్జాలీగూడ నుండి మల్కాజిగిరి చౌరస్తా వరకు నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి సంగారెడ్డి నియోజక వర్గం అసెంబ్లీ ఇంచార్జ్ పులిమామిడి రాజుతో కలిసి సంగారెడ్డి బీజేపీ నాయకులు , కార్యకర్తలు పాల్గొనడం జరిగింది. పులిమామిడి రాజు మాట్లాడుతూ ఈటెల రాజేందర్ అన్నను మల్కాజిగిరి నియోజకవర్గ ప్రజలందరూ భారీ మెజారిటీతో గెలిపించవసిందిగా విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా రోడ్ షో కు విచ్చేసిన బీజేపీ నాయకులకు, కార్యకర్తలకు, ప్రజలందరికి ధన్యవాదాలు తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో నక్కల శ్రీనివాస్, ఎంపీటీసీ ప్రభాకర్, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు ఏశ్వంత్, ఎస్సీ మోర్చా పట్టణ అధ్యక్షులు అవన్ కృష్ణ కాంత్, సందీప్,శివ శంకర్, మల్లెం లక్ష్మణ్, నల్ల సాయి కిరణ్, విష్ణు, బీజేవైఎం జిల్లా మాజీ అధ్యక్షులు పవన్, రమేష్, తిర్మల్, అనిల్ రాగం, చిన్న, తాలెల్మ రాము, మునిపల్లి రమేష్,అభిలాష్, మనోజ్, మహేష్, శివ, సోమశంకర్ మొదలగు వారు పాల్గొన్నారు.

# పాడి రైతుల అవగాహన సదస్సు కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే



నారాయణఖేడ్ సూర్య మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గ మండలంలోని జుకల్ శివారులో మూడు గుంటాల గ్రామంలోని విజయ పాల శితలి కారణ కేంద్రంలో నిర్వహించిన పాడి రైతుల అవగాహన సదస్సు కార్యక్రమనికి శుక్రవారం ముఖ్య అతిథి గా పాల్గొన్న శాసన సభ్యులు డాక్టర్ పట్లోళ్ళ.సంజీవ్ రెడ్డి ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సంజీవరెడ్డి కి విజయ డైరీ డిప్యూటీ డైరెక్టర్ శ్రీనివాస్ శాలువ కప్పి బొకే ఇచ్చి సన్మానించారు ఈ కార్యక్రమంలో విజయ డైరీ డిప్యూటీ డైరెక్టర్ మెదక్ శ్రీనివాస్ సంగారెడ్డి డిప్యూటీ డైరెక్టర్ మోహన్ మాజీ పిఐపి నెంబర్ మురళి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు భోజి రెడ్డి జీవన్ మాజీ ఎంపీటీసీ పండరీ రెడ్డి ఎంపీపీ తనయుడు రమేష్ చౌహన్ మని ఎంపీటీసీ దత్తు గౌడ్ మరియు పాడి రైతులు కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# వెలిమల శ్రీ లక్ష్మి అనంత పద్మనాభ స్వామి బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి





రామచంద్రపురం మేజర్ న్యూస్ : పటాన్చెరు నియోజకవర్గం తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని వెలిమెలలో గురువారం నిర్వహించిన శ్రీశ్రీశ్రీ లక్ష్మి అనంత పద్మ స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు, కళ్యాణ ఉత్సవంలో ముఖ్య అతిథిగా పాల్గొని, ప్రత్యేక పూజలు నిర్వహించిన పటాన్చెరు శాసనసభ్యులు శ్రీ గూడెం మహిపాల్ రెడ్డి దంపతులు. చైర్మన్ లలిత సోమిరెడ్డి వైస్ చైర్మన్ రాములు గౌడ్ కౌన్సిలర్ సుచిత్ర కొమురయ్య రవీందర్ రెడ్డి పిఎసి చైర్మన్ బుచ్చిరెడ్డి కార్పొరేటర్ పుష్ప నగేష్ మెట్టు కుమార్ యాదవ్ విట్టల్ రెడ్డి నవీన్ రెడ్డి నాగిరెడ్డి హాజరైన నియోజకవర్గ ప్రజాప్రతినిధులు. గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# సాహితీ హాస్పిటల్‌లో న్యూరో, డయాబెటిక్ ఉచిత వైద్య శిబిరంలో పాల్గొన్న ప్రజలు



సంగారెడ్డి మేజర్ న్యూస్ ; సంగారెడ్డి పట్టణం రైతు బజార్ ముందు ఉన్న సాహితీ హాస్పిటల్ లో ఉచిత న్యూరో, డయాబెటిక్ వైద్య శిబిరం విజయవంతమైంది. న్యూరో వైద్యులు డాక్టర్ బి.ఎస్.రెడ్డి, జనరల్ ఫిజీషియన్ డాక్టర్ వి శ్రీనివాస్ వైద్య పరీక్షలు చేశారు. మొత్తం 320మంది ఉచితంగా వైద్య పరీక్షలు చేయించుకున్నారని సాహితీ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ సాహితీ రాము తెలిపారు. న్యూరో డాక్టర్ హాస్పిటల్ లో 24 గంటల పాటు అందుబాటులో ఉంటారని వివరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



# ప్రభుత్వ భూముల్లో అక్రమ నిర్మాణాలు చేపడితే క్రిమినల్ కేసులు నమోదు చేస్తాం

## జిన్నారం తాహశిల్దార్ బిక్షపతి



జిన్నారం మేజర్ న్యూస్:జిన్నారం మండలం పరిధిలోని మాదారం లో సర్వే నెంబర్ 620 లో కొందరు వ్యక్తులు చేపట్టిన అక్రమ నిర్మాణాలపై రెవెన్యూ అధికారులు శుక్రవారం జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి ఆదేశాల మేరకు చర్యలు చేపట్టారు. 620,627,270,271,273,సర్వే నెంబర్ లలో అక్రమ నిర్మాణాల పై స్థానికులు, పట్టాదారుల ఫిర్యాదు మేరకు జిన్నారం తాహశిసిల్దార్ బిక్షపతి, ఆర్ఐ జయప్రకాష్ నారాయణ అధ్వర్యంలో రెవెన్యూ అధికారులు జిల్లా అధికారుల ఆదేశాల మేరకు వెంటనే స్పందించి అక్రమ నిర్మాణాలు కూల్చివేయడం జరిగింది. తాహశిల్దార్ బిక్షపతి మాట్లాడుతూ ప్రభుత్వ స్థలాన్ని అక్రమించేందుకు ప్రయత్నం చేసిన ప్రభుత్వ స్థలాన్ని అక్రమించేందుకు ఎవరు ప్రయత్నించినా ఉపేక్షించేది లేదని అలాంటి వారిపై క్రిమినల్ చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అర్ ఐ జయప్రకాశ్ నారాయణ, జిన్నారం రెవిన్యూ అధికారులు, అధికారులు, పోలీస్ సిబ్బంది, సర్వాయర్ రాంబద్రం, తదితరులు పాల్గొన్నారు.



సూర్య

శనివారం 16
మార్చ్ 2024

# దుర్గమ్మ తల్లి విగ్రహ పునః ప్రతిష్ఠాపన కార్యక్రమాలను జయప్రదం చేయాలి



పెద్ద శంకరంపేట్.. మేజర్ న్యూస్ : మండల కేంద్రమైన పెద్ద శంకరంపేటలోని దుర్గమ్మ తల్లి విగ్రహ పున ప్రతిష్ట కార్యక్రమం ఉత్సవాలలో ప్రతి ఒక్కరు పాల్గొని జయప్రదం చేయాలని దుర్గమ్మ తల్లి ఆలయ కార్యవర్గ సభ్యులు పేర్కొన్నారు.. శుక్రవారం పెద్ద శంకరంపేట లోని దుర్గమ్మ తల్లి దేవాలయం వద్ద విగ్రహ పున ప్రతిష్ఠాపన మహోత్సవ ఆహ్వాన పత్రికలను గ్రామ పెద్దల చేతుల మీదుగా ఆవిష్కరించారు.. శ్రీశ్రీశ్రీ మాధవానంద సరస్వతి స్వామి వారి ఆశీస్సులతో ఏప్రిల్ 4 వ తేదీ నుండి 9వ తేదీ వరకు ఉత్సవ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని వారు పేర్కొన్నారు.. ఏప్రిల్ 4వ తేదీన గణపతి పూజ పుణ్యాహవాచనం అఖండ దీపారాధన.. 5 వ తేదీన గణపతి పూజ నవగ్రహ మాతృక ప్రధాన దేవత కలశస్థాపన.. 6 వ తేదీన దుర్గమ్మ తల్లి సంతాన నాగేంద్రుడు కేశమ్మ తల్లి పాపమ్మ తల్లి ధ్వజస్తంభం అమ్మవారి పాదుకా ప్రతిష్ఠాపన తదితర కార్యక్రమాలు.. 7 వ తేదీన సాయంత్రం అమ్మవారికి బోనాల ఊరేగింపు.. 9వ తేదీన ఉగాది పర్వదినం సందర్భంగా ప్రత్యేక పూజలు సాయంత్రం బండ్ల ప్రదక్షణ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని ఆలయ కార్యవర్గ బాధ్యులు వివరించారు.. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యవర్గ బాధ్యులు గ్రామ పెద్దలు జంగం శ్రీనివాస్ మురళి పంతులు.. సుభాష్ గౌడ్.. దస్వంత్.. జోడు రవీందర్.. అన్నారం సత్యనారాయణ . బాయికాడి నర్సింలు చారి.. నీల కంటి విట్టల్ లొద లక్ష్మణ్ చాకలి నారాయణ మంగలి మనోహర్ సంగమేశ్వర్ భూమయ్య.. బుగుడాల సాయిలు.. శ్రావణ్ కుమార్ పున్నయ్య సీతారామారావు దేశ్పాండే.. అధిక సంఖ్యలో గ్రామ పెద్దలు గ్రామస్తులు పాల్గొన్నారు..

# ఆలయ కమిటీ చైర్మన్‌గా చౌటకూరి గోపాల్ రెడ్డి ప్రమాణ స్వీకారం

**ఆ ఏడుకొండల వాడి ఆశీస్సులతో గుడి అభివృద్ధికి పాటుపడతాను..!**



పటాన్ చెరు రూరల్ మేజర్ న్యూస్ ; ఆ వెంకటేశ్వరుని ఆశీస్సులతో లక్డారం గ్రామ దేవాలయ అభివృద్ధికి పాటుపడతానని నూతనంగా ఎన్నుకోబడ్డ ఆలయ కమిటీ చైర్మన్ చౌటకూరి గోపాల్ రెడ్డి అన్నారు.లక్డారం గ్రామ దేవాలయ కమిటీ చైర్మన్ పదవి తనకు కేటాయించినందుకు మంత్రికి, కాటా శ్రీనివాస్ గౌడ్ కి, తనను ఏకగ్రీవంగా ఎన్నుకున్న గ్రామ ప్రజలకు. ధన్యవాదాలు తెలిపారు గత పది సంవత్సరాలుగా బీ.అర్.ఎస్ ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలో ఉండటంతో ఆలయాలు అభివృద్ధికి నోచుకోలేవని అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో కాంగ్రెస్ నాయకులు దేవాలయ కమిటీ పదవులకు దూరంగా ఉన్నారు. అని ప్రస్తుతం రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో దేవాదాయ కమిటీలను ఎన్నుకుంటున్నారు.ఈ సందర్భంగా శుక్రవారం లక్డారం గ్రామంలో దేవాలయ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఈ సందర్భాన్ని పురస్కరించుకొని చౌటకూరి గోపాల్ రెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకంతో లక్డారం గ్రామ వెంకటేశ్వర స్వామి గుడి చైర్మన్ పదవి కీ తనను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం పట్ల అందరికీ కృతజ్ఞతలు తెలిపారు లక్డారం గ్రామ దేవాలయాన్ని ఇంకా అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని,అలాగే దేవాలయ మాన్యం వివరాలను వెలికి తీసి గుడి అభివృద్ధికి పాటుపడతానని అన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు నీలం మధు ,చిట్కుల్ గ్రామ ఎం.పీ.టీ.సీ నరేందర్ రెడ్డి,లక్డారం గ్రామ ఎం.పీ.టీ.సీ మేడిశెట్టి శ్రీనివాస్,లక్డారం గ్రామ మాజీ సర్పంచ్ రాజిరెడ్డి.తోపాటు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా గోపాల్ రెడ్డిని ఘనంగా సత్కరించారు.

# ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం నూతన చైర్మన్‌గా బి పాండు





పటాన్ చెరు రూరల్ మేజర్ న్యూస్ ; పటాన్ చెరు మండలం రుద్రారం గ్రామంలో నేడు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం నూతన చైర్మన్ బి పాండు ఏకగ్రీవంగా ఎన్నుకున్న 11 మంది కమిటీ సభ్యులచే ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం డైరెక్టర్లు అధికారుల సమక్షంలో ఏకగ్రీవ పత్రాన్ని ఎలక్షన్ అధికారి అందజేశారు నూతన చైర్మన్ బి పాండు మర్యాదపూర్వకంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు సంగారెడ్డి జిల్లా డి సి ఓ అధికారిని మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించిన నూతన చైర్మన్ బి పాండు,మరియు కమిటీ సభ్యులు డైరెక్టర్లు,ఈ కార్యక్రమంలో నూతన చైర్మన్ బి పాండు వారి సతీమణి గాయత్రి మరియు వైస్ చైర్మన్ కురుమ మద్దూరి శివన్న, లింగన్నోళ్ల వీరేందర్ రెడ్డి,గాదె మాణిక్యం, బేకరీ బుచ్చమ్మ, మాచన్న గారి ప్రవీణ్ రెడ్డి, గుర్రాల విష్ణువర్ధన్ రెడ్డి, పేట కుమ్మరి నాగేష్, కైలా లక్ష్మి,, మరియు కార్యదర్శి దండు రాజు, సిబ్బంది వాసుదేవ్, శ్రీధర్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారుఅనంతరం నాతోపాటు డైరెక్టర్లకు గ్రామ పెద్దలు,ప్రజలకు తాజా మాజీ సర్పంచ్ సుధీర్ రెడ్డి, వార్డు సభ్యులకు ఘనంగా సన్మానించారు గ్రామ ప్రజలకు నాకు సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.

# మనోహరాబాద్ గ్రామంలో పశువులకు ఉచితంగా గాలి కుంటు వ్యాధి టీకాలు

**జిల్లా పశు వైద్య అధికారి వెంకటయ్య**



తూప్రాన్ :మేజర్ న్యూస్ : మనోరహాబాద్ గ్రామంలో పశువైద్య శాఖ ఆధ్వర్యంలో, ఉమ్మడి మండలంలో పశువుల లో ఉచితంగా గాలి కుంటు వ్యాధి రాకుండా టీకాలు వేయడం జరిగింది.. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా, డాక్టర్ వెంకటయ్య జిల్లా పశు వైద్యాధికారి హాజరై. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉమ్మడి మండల రైతులు పశువులకు టీకాలు సదినం చేసుకోవాలని ఆయన తెలిపారు, కార్యక్రమం శుక్రవారం నుంచి నెల రోజుల పాటు. జరుగుతోంది. ఈ అవకాశాన్ని మండలంలోని అన్ని గ్రామ రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు తూప్రాన్ మండల పశు అధికారి, డాక్టర్ జి లక్ష్మి, తూప్రాన్ పశువైద్యశాల, పశు వైద్య సిబ్బంది, మంజుల, రామస్వామి , చిరంజీవి, శేఖర్, పాల్గొన్నారు

# గాలి అనిల్ కుమార్‌కు నాయకుల సన్మానం



మునిపల్లి : జహీరాబాద్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి గాలి అనిల్ కుమార్‌ను శుక్రవారంనాడు పట్‌పల్లిలోని పోతులబొగుడలోని మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్? నివాసంలో మండల బీఆర్ఎస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. ఈసందర్భంగా అనిల్ కుమార్ గెలుపు కోసం తమ వంతు కృషి చేస్తామని నాయకులు తెలిపారు. అనిల్ కుమార్‌ను సన్మానించిన వారిలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు జైపాల్? రెడ్డి, పైతర సాయికుమార్, మండల నాయకులు శివశంకర్,. భాస్కర్, శంకర్, తాటిపల్లి మల్లేశం తదితరులు ఉన్నారు.